**కథ**

# ఐతే...

## "ఐతే..ఇప్పుడు నన్నేం చేయమంటావు?" కోపంగా అడిగాడు గోపాలం.

**"మిమ్మల్నేం చేయమంటానూ? అసలు ఆ దేవుడ్ని అనుకోవాలి... ఆడదానిగా పుట్టించి మా ఆడవాళ్లకు ఇన్ని కష్టాలు పెడుతున్నందుకు..." విసురుగా అంది ముక్కు చీదుతూ హైమవతి.**

''పోనీ నీకో బాడీగార్డుని పెట్టనా?'' అడిగాడు గోపాలం ఒళ్ళు మండి.

''ఏంటి కామెడీనా. నాకిక్కడ మండిపోతోంది'' అంది హైమవతి. ఆమెకిలాగా మండడానికి కారణం... కంటే కారణాలు చాలా వున్నాయి. పొద్దున్నే లేచి ఇంటి పని, వంట పని చేయాలి. గోపాలం పనిలో సాయం కూడా చేయడు. పైగా నేను మగాడ్ని. రోజూ ఎంత కష్టపడిపోతున్నానో నీకేం తెలుసు. ఇంట్లో కూచుని వండి, వార్చి పెట్టడమే కదా నీ పని అంటాడు. అక్కడ్నుంచి హైమవతికి మండడం మొదలుపెడుతుంది. మధ్యాహ్నం వేళ కూరగాయల కోసం మార్కెట్‌కు సిటీ బస్సులో వెళ్తుంటే ఎవడో ఓ ఆకతాయి ఆమెని అల్లరి పెడతాడు. కాలి మీద పడిపోతాడు. మళ్ళీ అక్కడ మండుతుంది. తను ఆడదనే కదా వాడికి చులకన. అదే మగవాళ్లకు ఇలాంటి బాధలుంటాయా?

ప్రతి నెల ఆ మూడ్రోజులు నరకం. హెల్... ఎంత కంపరంగా వుంటుంది, ఎంత చిరాగ్గా వుంటుంది? ఎవరికీ చెప్పుకోని సమస్య. ఒక్కోసారి కడుపులో నొప్పి కారణం తను స్త్రీ కావడం వల్లే కదా. ఇక ప్రెగ్నెన్సీ, డెలివరీ, అమ్మో... ఆ బాధ పగవాడికి కూడా వద్దు అనిపిస్తుంది. ఇలా లిస్టు రాయడం మొదలుపెడితే టీవీ డైలీ సీరియల్‌లా ఆరంభమే కానీ అంతం ఉండదు. ఆమె దేవుడ్ని తరచూ నిందించడానికి కారణం లేదా కారణాలు ఇవే. దీనికంతటికీ కారణం ఆ దేవుడు. ఆ దేవుడే కనుక తనని ఆడదానిగా పుట్టించకపోతే...

ఇది హైమవతి వెర్షన్. గోపాలం ఫీలింగ్ కూడా ఇలాంటిదే. కాకపోతే తను ఇన్ని కష్టాలుపడ్డానికి కారణం ఆ దేవుడు...సంసారాన్ని పోషించడానికి గానుగెద్దులా కష్టపడాలి. పిల్లల్ని పెంచి పోషించాలి. ఉద్యోగం వెతుక్కోవాలి. కరెంటు బిల్లు, ఫోన్ బిల్లు... ఇలా మగాడు కాబట్టి తనే కట్టాలి.

రోజూ షేవింగ్ చేసుకోవాలి. బోల్డు ఖర్చు. అదో పని. తన భార్య అయితే ఎలా వున్నా ఫర్లేదు. పాపం ఆడపిల్లకదా అంటారు. అదే తనకైతే కుటుంబాన్ని పోషించాల్సిన బాధ్యత మగాడిదే కదా అంటారు. అదే తను స్త్రీ అయితే... హాయిగా ఇంట్లో కూర్చుని ఇంటి పని, వంట పని చేసుకోవచ్చు. స్త్రీ అని ఎవరైనా సానుభూతి చూపిస్తారు. కష్టపడాల్సిన పనిలేదు. ఇదీ గోపాలం వెర్షన్.

★★★

రోజుకు వాళ్ళు ఓ పది పదిహేనుసార్లయినా ''నువ్వే నయం అంటే నువ్వే నయం'' అని అనుకుంటూ, దీనికంతటికీ కారణం ఆ దేవుడే అని నిందిస్తూ ఉత్త పుణ్యానికి ఆ దేవుడ్ని నిందిస్తూ వుంటారు. ఇలా ఒకటికాదు, రెండు కాదు, రోజులు కాదు, నెలలు కాదు నాలుగు సంవత్సరాలుగా దేవుడ్ని నిందిస్తూనే వున్నారు. దేవుడి చెవులు తూట్లు పడ్డాయి. వీళ్ళ నిందలు భరించి భరించి ఇక తన వల్ల కాదు అనుకున్నాడు. నిష్ఠూరాలు కావు, సాక్షాత్తు దెప్పిపొడుపులే. ఇక భరించలేకపోయాడు. అందుకే వాళ్ళ ముందుకు వచ్చాడు దేవుడు.

ముందు దేవుడు సరాసరి వీళ్ల దగ్గరికి వచ్చేసరికి మొగుడూ పెళ్లాలిద్దరూ నమ్మలేదు. చాలారకాలుగా ప్రయత్నించి, చివరికి తను ఎవరో రుజువు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది.

''నిజంగా మీరు దేవుడే అయితే మీకో చిక్కు ప్రశ్న. ఇప్పుడు రోజూ వచ్చే 'చచ్చినా ఆపేయను' డైలీ సీరియల్ పదహారువేల ఏడువందల డెబ్బయి నాలుగో ఎపిసోడ్‌లో హీరోయిన్ ప్రెగ్నెంటవుతుంది. ఆ విషయం నాలుగో ఎపిసోడ్‌లోనే తెలిసిపోతుంది. అయితే డాక్టర్లు ఇంకా కన్‌ఫర్మ్ చేయరు. ఎప్పటిలోగా కన్‌ఫర్మ్ అవుతుంది? హీరోయిన్ ప్రెగ్నెంటా కాదా?'' అడిగింది దేవుడ్ని హైమవతి.

''ఈమాత్రం నేను చెప్పలేనా?'' అన్నాడు దేవుడు.

''నేను కాన్వెంట్‌కు వెళ్ళేప్పుడు చూసాను. అప్పట్నుంచి ఇంకా తేలనూలేదు. నా బుర్రకు తట్టనూ లేదు. ఈ విషయంలో బాబాయ్, పిన్ని తగవులాడుకుని విడాకులు కూడా తీసుకున్నారు. మా బామ్మ టెన్షన్‌తో నరాలు పుటుక్కున తెగి చచ్చిపోయింది. మీరు చెప్పండి చూద్దాం'' దేవుడ్నే ఛాలెంజ్ చేసింది హైమవతి.

టాపిక్ ఎక్కడికో వెళ్తోందని దేవుడికి అర్థమయింది. వెంటనే దివ్యదృష్టితో ఆ విషయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేసి షాక్ తిన్నాడు. హీరోయిన్ ప్రెగ్నెంటా? కాదా అన్న విషయంలో సీరియల్ రచయిత, దర్శకుడు, నిర్మాత కూడా ఏమీ అనుకోలేదు. చీటీలు వేసుకుంటున్నారు.

తన శక్తులన్నీ ఉపయోగించి ఆ సీరియల్ అయిపోయేలోగా, జనాలకు టీవీ సీరియల్ మీద విసుగొచ్చి చూడ్డం మానేస్తారు కాబట్టి ఆ కారణంగా సీరియల్ ఏ లక్ష యాభై వేల ఎపిసోడ్‌వద్దో ఆగిపోతుంది. కనుక అప్పటివరకూ కూడా ఏ విషయమూ తేలదు. అదే విషయం హైమవతికి చెప్పి వేరే విధంగా తను దేవుడ్ని అని నిరూపించుకున్నాడు.

''ఐతే ఇప్పుడు చెప్పండి నన్నేం చేయమంటారు? అస్తమానం అంతా ఆ దేవుడివల్లే అని నిందించకుండా ఉండాలంటే ఏం చేయాలి?'' దేవుడు అడిగాడు.

హైమవతి చెప్పింది ''హాయిగా నన్ను మగాడిగా మార్చండి. కాలుమీద కాలు వేసుకుని ఉండొచ్చు''

ఆ వెంటనే గోపాలం ''ఆ పని చేయండి. మగాడికి ఎన్ని కష్టాలో తెలిసిరావాలి తనకు. నన్ను స్త్రీగా మార్చండి. ఆడుతూ పాడుతూ పని చేస్తుంటే అలుపూ సొలుపూ ఏమున్నది అని పాడుకుంటూ ఉంటాను. ఏ టెన్షనూ ఉండదు''

ఇద్దరూ మారిపోవాలనే నిర్ణయానికి వచ్చారు. దేవుడు ఆలోచనలో పడ్డాడు.

''ఐతే ఒక పనిచేస్తాను. మిమ్మల్ని పూర్తిగా మార్చేబదులు ఆ లక్షణాలు, అనుభూతులు మీలో కలిగేలా చేస్తాను. సంవత్సరం గడువు. ఆ తరువాత కూడా మీకు మీ మారిన లక్షణాలు నచ్చితే పూర్తిగా మార్చేస్తాను''

''అంతే?'' భార్యాభర్తలు కోరస్‌గా అడిగారు.

''మరేంలేదు. మీ భార్య హైమవతి ఈ క్షణం నుంచి పురుష లక్షణాలను పుణికి పుచ్చుకుంటుంది. బయట ప్రపంచానికి తెలియదు. తనకు పురుషుడి లాగానే మీసాలు, గడ్డాలు వస్తాయి. ఆలోచనలూ అలాగే ఉంటాయి. అందరికీ మీ భార్య మీలా కనిపిస్తుంది, గొంతు మీలా వినిపిస్తుంది. మీరు మీ భార్య హైమవతిలా మారిపోతారు. అంటే ఈ లక్షణాలు వచ్చేస్తాయి. స్త్రీలానే ఆలోచిస్తారు. స్త్రీలకు ఉండే శారీరక ఇబ్బందులు



అన్నీ
ఉంటాయి. సంవత్సరం వ కూ మీ ప్రవర్తన పర
స్పర విరుద్ధంగా వుంటుం ). సరిగ్గా సంవత్సరం
తరువాత నేను ప్రత్యక్షమ తాను. అప్పటివరకూ
తిరిగి మీకు మీ రూపాల్ కి మారాలన్నా మార
లేరు. తథాస్తు'' అంటూ ాయమయ్యాడు.

★★★

హైమవతి ఒళ్ళు విరుచు ని లేచింది. టైం ఏడ
యింది. తనకిప్పటివరకూ మెలకువ రాకపోవడమే
మిటి? నాలుగింటికే త లేవాలికదా. వెంటనే
గుర్తొచ్చింది. ఈ క్షణం ంచి తను పురుషుడు
అని లేచి వెళ్లి వాకిట్లోకి ొంగి చూస్తే గోపాలం
ముగ్గులేస్తున్నాడు. తనకు మాత్రమే మొగుడిలా
కనిపిస్తున్నాడు. అందరికీ మాత్రం హైమవతిలా
అనిపిస్తాడు. సంతోషం ఉంది హైమవతికి.
స్నానానికి బాత్రూంలో కి వెళ్ళబోయింది.
అద్దంలో గడ్డం పెరిగి నిపించింది. ముందు
కెవ్వున కేకవేసి వెంటనే ద డి మాటలు గుర్తొచ్చి
షేవింగ్ సెట్‌కోసం వెళ్లి షేవింగ్ చేసుకుంది.
కొద్దిగా బోర్ అనిపించిం . మొదటిసారి ఏ సంకో
చంలేకుండా స్నానం చేసిం ది.

★★★

గోపాలానికి థ్రిల్లింగ్‌గా ఉంది. మొదటిరోజు కదా. ముగ్గు వేయడం, వంట చేయడం, ఆడుతూ పాడుతూ చేయవచ్చనిపించింది. టిఫిన్ డైనింగ్ టేబుల్ దగ్గర సర్ది భార్యను కేకేసాడు.

**రజని**

''ఏమండీ''
అని పిలవడం కొత్త అనుభవం గోపాలానికి.

ఆ రోజు అలవాటు చొప్పున గోపాలం బదులు హైమవతి మొగుడ్ని కేకేసింది గోపాలం పొజిషన్ లోకి వచ్చి. గోపాలం హైమవతి పొజిషన్‌లో ఉండడం ఆ మాటలు పడవలసి వచ్చింది. కొద్దిగా బాధేసింది. అయినా హైమవతిలా నాలిక బయట పెట్టి మళ్ళీ లోపలికి తోసి దులిపేసుకున్నాడు.

★★★

హైమవతి ఆఫీసుకువెళ్లింది. రిజిస్టర్‌లో సంతకం చేస్తుంటే బాస్ పిలిచాడు. దేవుడి వరంవల్ల హైమవతి అందరికీ గోపాలంలానే కనిపిస్తున్నాడు. మాటా అలాగే వినిపిస్తోంది.

''నిన్న పూర్తి చేయమన్న ఫైల్స్ ఎంతవరకు వచ్చాయి? సాయంత్రం వరకు నా టేబుల్ మీద వుండాలి'' ఆర్డర్ జారీ చేసాడు.

హైమవతికి చికాకు, కోపం వచ్చాయి. అయినా తమాయించుకుని టేబుల్ దగ్గరకు వచ్చింది. ఫైల్స్ కంప్లీట్ చేయడంలో నిమగ్నమైంది.

★★★

గోపాలానికి నడుం పట్టేసింది ఇల్లు దులిపి, వంట పాత్రలు తోమి, మళ్ళీ వంటకి వార్చేసరికి. ఈలోగా కూరగాయలు తీసుకురావాలన్న విషయం గుర్తుకొచ్చింది.

బ్యాగుతో బస్సులో మార్కెట్‌కు బయల్దేరాడు. బస్సు క్రిక్కిరిసి ఉంది. గోపాలం అందరికీ హైమవతిలా (అమ్మాయిలా) కనిపిస్తున్నాడు కాబట్టి అందరూ అతడ్ని (ఆమె అనుకుని) దొంగ చూపులు చూస్తున్నారు. ఒకడు వెనగ్గా వచ్చి గోపాలం నడుం మీద గిల్లాడు. కోపం, ఉక్రోషం... ఇంకొ

కడు ఎక్కడో చేయి వేసాడు. కళ్లల్లో నీళ్ళు తిరిగాయి గోపాలానికి.

★★★

ఇంటికి వచ్చేసరికి నాలుగైంది. ఆ రోజు బట్టలు ఉతకలేదని అర్థమైంది. బట్టలు ఉతికేసరికి నడుం పట్టేసింది. ఉతికిన బట్టలు ఐరన్ చేయాలి. ఆ విషయం తలచుకోగానే నీరసం ముంచుకొచ్చింది. కాసేపు నడుం వాల్చుదామని అనుకునే సమయంలోనే సాయంత్రానికి వంట చేయాలని గుర్తొచ్చింది. మళ్ళీ పని.

★★★

హైమవతికి అలసట వచ్చేసింది. సాయంత్రం కాబూలీవాలా వచ్చాడు. తనకు ఇవ్వవలసిన వడ్డీ వెంటనే చెల్లించమన్నాడు. అతనికి సర్ది చెప్పేసరికి తల ప్రాణం తోకకు వచ్చింది హైమవతికి. ఈ లోగా బాస్ పిలిచాడు.

ఫైళ్ళు పూర్తి చేయలేదని చాలా ఘోరంగా మాట్లాడాడు. బాస్ నుంచి అక్షింతలు వేయించుకుని బయటకు రాగానే ఫైనాన్స్ అతను వచ్చాడు. స్కూటర్‌ను ఇన్‌స్టాల్‌మెంట్స్ మీద తీసుకున్నాడు గోపాలం. అతన్ని బ్రతిమాలి వచ్చేనెలలో రమ్మని చెప్పింది హైమవతి.

రాత్రి అయింది. ఇంట్లో గోపాలం తన కోసం ఎదురుచూస్తూ తను వెళ్ళగానే సవాలక్ష ప్రశ్నలు అడుగుతాడు ఇప్పటివరకూ ఎక్కడికి షికారుకు వెళ్లొచ్చారు, ఏం చేసొచ్చారు అని. ఎందుకంటే గోపాలం తన ప్లేస్‌లో ఉంటాడు కాబట్టి.

★★★

ఆ రోజు గోపాలానికి మరో ప్రాబ్లెం. ఎంబర్రాసింగ్ సిట్యుయేషన్. తప్పనిసరి అయిన మూడ్రోజుల ప్రాబ్లెం. చికాకు, చీదర, కంపరం... హైమవతి ఎలా భరిస్తోంది?

★★★

రోజులు గడుస్తున్నాయి. ఇద్దరూ చిక్కిపోయారు. ఒకరిమీద మరొకరు పడి ఏడ్చే సిట్యుయేషన్.

## కొత్త పాత్ర

కొంతమంది తారలకి మంచి గ్లామర్ పాత్రలు పోషించి తమ అందచందాలతో ప్రేక్షకుల్ని కట్టిపడేసే అవకాశాల వెనుక ఉంటుంది. మరికొంత అవకాశాల్ని చేజిక్కించుకోవాలని ఉంటుంది. మరికొంత మంది తారలైతే గ్లామర్‌తో పాటు యాక్షన్ చిత్రాల్లో కూడా తమ సత్తా నిరూపించుకోవాలనుకుంటారు. ఇషా కొప్పీకర్ కూడా యాక్షన్ చిత్రాల్లో నటించాలని ఉవ్విళ్ళూరుతోంది. ఖయామత్ చిత్రంలో నా నటన చూసిన కొంతమంది దర్శకులు తాము తీయబోయే యాక్షన్ చిత్రాల్లో అవకాశాలిస్తామని చెప్తారంటోంది. ఈ విధంగానైనా తన కెరీర్ బాగు పడుతుందని ఆమె ఆశిస్తోంది.



హైమవతికి గోపాలం పొజిషన్ మీద జాలేసింది. రోజూ షేవ్ చేసుకోవడం ఎంత చిరాకు. ఎప్పుడూ ఫైళ్ళు చూడ్డం ఎంత కష్టం. తన భర్త ఎలా భరిస్తున్నాడు? అప్పుల బాధ, ఆఫీసులో బాస్‌తో టెన్షన్, వర్క్, డబ్బు సంపాదించాలి, సరిపడా సంపాదించాలి. అదే టెన్షన్, డిప్రెషన్, వత్తిడి...హారిబుల్.

★★★

గోపాలం ఫీలింగ్ అలాగే ఉంది. హైమవతి ఇవన్నీ ఎలా భరిస్తోంది? ఇంటి చాకిరీ తక్కువుందా? తను చేసి అనుభవించడంలేదూ. బట్టలు ఉతకడం, బజారుకు వెళ్లి కూరగాయలు తీసుకురావడం, ఆకతాయిల వెకిలి చేష్టలు భరించడం, స్త్రీలకుండే సమస్యలు ఫేస్ చేయడం... ఇంకా నయం పెయిన్స్, ప్రసవ వేదన లేదు. పాపం హైమ...అనిపించింది.

★★★

''ఇదంతా ఆ దేవుడివల్లే..'' ఇద్దరూ మళ్ళీ దేవుడ్ని నిందించడం మొదలుపెట్టారు. దేవుడి చెవులు మళ్ళీ తూట్లు పడ్డాయి. సంవత్సరం కాకముందే ఆ నిందలు మొదలయ్యాయి.

★★★

''ఐతే ఇప్పుడు నన్నేం చేయమంటారు?'' దేవుడు అడిగాడు చిరునవ్వుతో.

''మేము మామూలుగా మారిపోతాం'' కోరస్గా మొగుడూ పెళ్లాలు అన్నారు.

''మగవాళ్లని చులకన చేయడం నాదే తప్పు. బరువు బాధ్యతలు మోయాలి. మాకోసం కష్టపడాలి. అతను లేకుండా నేను లేను'' అంది హైమవతి.

''అదేం కాదు. స్త్రీని చులకనగా మాట్లాడ్డం నాదే తప్పు. అసలు తను లేకపోతే నేనే లేను. నాకు వండి పెట్టి నా కష్టసుఖాల్ని చూస్తూ నా బిడ్డను కడుపులో మోస్తూ...'' ప్రేమగా భార్య కళ్లల్లోకి చూస్తూ అన్నాడు.

దేవుడు నవ్వి అన్నాడు ''అదే సృష్టిలోని అందం. స్త్రీ పురుషులు రెండు కళ్ళు. స్త్రీ ప్రకృతి, పురుషుడు ఆ ప్రకృతిని తనలో ఇముడ్చుకుంటాడు. ఎవరి గొప్ప వారిది. ఎవరు ఎవరికీ తక్కువకాదు. ఇది మీకు తెలియాలనే మిమ్మల్ని మార్చాను. తథాస్తు'' మాయమయ్యాడు దేవుడు.

★★★

''ఐతే మనమిప్పుడు మామూలు భార్యాభర్తలం. ఇద్దరం సమానమే. ఇద్దరమూ గొప్పే'' అన్నాడు గోపాలం. హైమా ఒకరికొకరు కోపరేట్ చేసుకోవాలని నిర్ణయించేసుకున్నారు.

''ఐతే మనకన్నా మనల్ని సృష్టించిన ఆ దేవుడు ఇంకా గొప్ప'' అంది హైమవతి.

''ఐతే ఆ దేవుడికి కృతజ్ఞతలు'' అనుకున్నారిద్దరూ మనస్ఫూర్తిగా.

❖